సమ్మిట్‌లో మాట్లాడుతున్న శ్రీచైతన్య కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణమూర్తి

'శ్రీచైతన్య'లో గ్లోబల్ ఎడ్యుకేషన్ సమ్మిట్

ఖమ్మం రూరల్, మే 2: మండలంలోని శ్రీచైతన్య కళాశాలలో గ్లోబల్ ఎడ్యుకేషన్ సమ్మిట్-2024ను కళాశాల బాధ్యులు గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ పన్నాల కృష్ణమూర్తి.. విదేశాల్లోని ఉన్నత విద్యా విధానం, యూనివర్సిటీల ఎంపిక, అడ్మిషన్ల ప్రక్రియ తదితర విషయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించామని తెలిపారు. కాగా, ఈ సమ్మిట్‌లో దేశంలోని 17 యూనివర్సిటీల నుంచి 400 మంది విద్యార్థులు హాజరయ్యారు. కళాశాల డైరెక్టర్ శ్రీవిద్య, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సాయిగీతిక మాట్లాడుతూ.. మెట్రో నగరాలకే పరిమితమైన ఇలాంటి సమ్మిట్‌లను ఖమ్మంలో నిర్వహించుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. సీఈవో శ్రీనివాస్, ఏవో వైశాలి, విభాగాల అధిపతులు రాజేశ్, కృష్ణ, సుదర్శన్, హరి ప్రసాద్, శ్రీకుమార్ పాల్గొన్నారు.

జేఎన్‌టీయూ, ఇస్రో ఇంటర్న్‌షిప్‌కు 'బ్యూలా'

విద్యార్థిని బ్యూలాను అభినందిస్తున్న కళాశాల బాధ్యులు

కొణిజర్ల, మే 2: మండలంలోని తనికెళ్ల విజయ ఇంజినీరింగ్ కళాశాలలో ఫైనల్ సీఎస్ఈ చదువుతున్న పీ.బ్యూలా జేఎన్‌టీయూ, ఇస్రో సంయుక్తంగా నిర్వహించే ఇంటర్న్‌షిప్‌కు ఎంపికైంది. యూనివర్సిటీ పరిధిలోని కళాశాలల నుంచి ఇద్దరు విద్యార్థులు ఎంపికకాగా వీరిలో బ్యూలా ఒకరు. 'ఎన్ఆర్ఎస్‌సీలో హైరిజల్యూషన్ ఇమేజ్ డేటా క్వాలిటీ ఎనాలసిస్' అనే అంశంపై కే.నాగరాజు సైంటిస్ట్ ఎస్ఎఫ్ గైడెన్స్‌లో బ్యూలా ప్రాజెక్టు పూర్తి చేసింది. ఈ ప్రాజెక్టు మెరిట్ సర్టిఫికెట్‌ను జేఎన్‌టీయూహెచ్, ఇస్రో సౌజన్యంతో ఆమెకు బహూకరించారు. బ్యూలాను కళాశాల చైర్మన్ పారుపల్లి ఉషాకిరణ్‌కుమార్, వైస్‌చైర్‌పర్సన్ విజయలక్ష్మి, ప్రిన్సిపాల్ డాక్టర్ జాన్‌బాబు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ చిన్నయ్య, హెచ్‌వోడీ సంధ్యారాణి గురువారం అభినందించారు.

స్వాతంత్ర సమరయోధుడి మృతికి బీఆర్ఎస్ నేతల నివాళి

చింతకాని, మే 2: మండలంలోని నాగులవంచకు చెందిన స్వాతంత్ర సమరయోధుడు అంబటి వెంకటయ్య (93) బుధవారం రాత్రి అనారోగ్యంతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు, బీఆర్ఎస్ నాయకులు పుల్లయ్య, సత్యనారాయణ, హనుమంతరావు, వెంకటలచ్చయ్య, మనోహర్ బాబు, అంబటి శాంతయ్య, వెంకటి, పలు పార్టీల నాయకులు గురువారం నాగులవంచకు వెళ్లి వెంకటయ్య భౌతికకాయంపై పూలమాలల ఉంచి నివాళులర్పించారు.

CITY UNION BANK LTD
1-7-64 & 65 , Trunk Road , Khammam, Telangana-507003,
email: cub265@cityunionbank.com ✆ 9346857102

JEWEL LOAN AUCTION - PAPER PUBLICATION
(BORROWER DECEASED - CASE)

The below mentioned borrowers have availed Jewel Loan in our **Khammam Branch** as detailed below. As the said accounts are overdue, notices have been served to those borrowers, demanding for the closure of the accounts. It was understood that the said borrowers were deceased and the notices got returned.

Till now, no Legal Heirs have come forward to submit the claim application, and in some cases, Death certificate / Legal Heirship certificate has not been obtained / not even applied by the heirs of the deceased.

Under these circumstances, settlement of the death claim is getting delayed. Utmost steps were taken to settle the jewel loan, by contacting the borrower address, neighbors of the deceased family members residing in the address of the deceased borrower and relatives of the deceased borrower. But nothing got materialized.

At this juncture, the legal heirs of the Deceased are advised to come to the branch to settle the account immediately, by submitting claim application along with the KYC documents and other proof, as required, failing which, within 15 days of this paper publication the mentioned jewels will be sold in the public auction to be conducted in the Branch Premises **on 22.05.2024 at 11.00 am.**

In case, if any surplus amount is available from the sale proceeds of the auction conducted, would be adjusted to other dues if any to the Bank by the borrower.

In case of any part payment made in the account, after this notice is served and still it is not closed, the bank reserve the right to auction such Jewels also.

The Bank has the absolute right to cancel / postpone the date of auction without any prior notice and that the Bank has the right to refrain from auctioning of certain jewels.

Sl. No.	Jewel Loan No.	Date of loan	Name & and Address of the borrower	Wt. of the jewel in grms	Loan amount (Rs.)
1.	50211202 4950080	19.02.2019	**Ms.Keerthi Ramadevi D/o.Lakshminarayana W/o.Venugopala Rao** D.No.8-8-39 , RICCA Bazar, Brahmin Street, Khammam, Telangana-507001.	23.10	38,000/-
2.	50211202 4950081	19.02.2019		25.80	40,000/-

Note: 1) The bidders should bring their PAN details and ensure KYC compliance as per RBI norms. **2)** The successful bidder has to pay the entire bid amount immediately, otherwise their EMD will be forfeited. **3)** Payment to be made only by transfer from account or through RTGS/NEFT. NO CASH PAYMENT TO BE MADE DIRECTLY TO THE LOAN ACCOUNT.

Place : Khammam
Date : 02.05.2024
Branch Manager
City Union Bank Limited

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

WANTED

jobs

★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం. జీతం: 16k to 18k, ఏజెంట్ కమీషన్ 6k. Ph: 9640258899, 9640468899
T-311845-All

అతి తక్కువ ఖర్చు
అత్యధిక ప్రచారం

CHANGE OF NAME

★I, **SIRISHA KONDISETTY** (Old name), **W/o. SAMBA SIVA RAO GOVADA,** R/o. H.No. 1-3-25/7/3/B, Saradhi Nagar, Ganesh Nagar Board, Khammam District, Telangana-507003, Changed my name as **SIRISHA GOVADA** (New name), Henceforth, I shall be called as **SIRISHA GOVADA** for all purposes.
NTW-00

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

తెలంగాణ హక్కుల సాధనే ధ్యేయం

- పార్లమెంట్‌లో ప్రజా సమస్యలే బీఆర్ఎస్ ఎజెండా
- కూసుమంచి, నేలకొండపల్లి సమావేశాల్లో 'నామా'
- కాంగ్రెస్ వాగ్దానాలను నమ్మొద్దు: వద్దిరాజు, కందాళ

కూసుమంచి, (నేలకొండపల్లి) మే 2: రాష్ట్ర హక్కుల సాధనే లక్ష్యంగా పని చేస్తానని ఖమ్మం పార్లమెంటు నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి నామా నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఎంపీగా పనిచేసిన ఇన్నాళ్లు కూడా రాష్ట్ర ప్రయోజనాల కోసమే పోరాడానని అన్నారు. పార్లమెంట్‌లో ప్రజా సమస్యల పరిష్కారమే ఎజెండా బీఆర్ఎస్ ఎంపీలం పనిచేస్తున్నామని అన్నారు. ఇవన్నీ గమనించి ఈ ఎన్నికల్లో కూడా తనను మరోసారి గెలిపించాలని కోరారు. పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా నేలకొండపల్లి, కూసుమంచిలో గురువారం రాత్రి జరిగిన సమావేశాల్లో ఆయన మాట్లాడారు. ప్రత్యేక రాష్ట్రం కోసం చేసిన ఉద్యమంతోపాటు తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంలో ఉద్యమ నేత కేసీఆర్ ముందు వరుసలో ఉన్నారని గుర్తుచేశారు. తప్పుడు వాగ్దానాలు, నమ్మశక్యం కానీ మాటలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌తో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.

అధికారం కోసం తప్పుడు హామీలు

రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ.. గత అసెంబ్లీ ఎన్నికల్లో అమలు కానీ హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. ఈ ఐదు నెలల్లోనే ప్రజల నుంచి వ్యతిరేకతను చవి చూస్తోందని విమర్శించారు. ప్రతీ కార్యకర్తా కష్టపడి పని చేసి మంచి మెజార్టీతో నామాను గెలిపించాలని కోరారు. పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. గతంలో జిల్లాలోనే అత్యధికంగా పాలేరు నియోజకవర్గంలో నామా నాగేశ్వరరావుకు మెజార్టీ వచ్చిందని, ఈ సారి కూడా అలానే మెజారిటీ అందిద్దామని అన్నారు. పార్టీ నాయకులు ఉన్నం బ్రహ్మయ్య, వేముల వీరయ్య మరికంటి ధన లక్ష్మి, రామసహాయం బాలకృష్ణా రెడ్డి, నాగుబండి శ్రీనివాసరావు, బెల్లం వేణు, అనీఫ్ పాషా, రాంరెడ్డి, రాంచంద్రు పాల్గొన్నారు.

'నామా గెలుపునకు కృషి'

ఖమ్మం, మే 2: బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి నామా నాగేశ్వరరావు గెలుపునకు కృషి చేస్తామని నగరంలోని నందమూరి అభిమానులు చెప్పారు. వారు గురువారం నామా నాగేశ్వరరావును ఖమ్మంలోని ఆయన నివాసంలో కలిశారు. ఎన్‌టీఆర్ ప్రతిమను బహూకరించి, మద్దతు తెలిపారు. పార్లమెంట్ సెంట్రల్ హాల్‌లో ఎన్‌టీఆర్ విగ్రహం ఏర్పాటుకు నామా చేసిన కృషిని గుర్తు చేసుకున్నారు. తాళ్లూరి శ్రీనివాస్, నల్లమల రంజిత్, సతీష్, రంగారావు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రచారంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి నామా, చిత్రంలో వద్దిరాజు, కందాళ

'నామా' గెలుపు కోసం శ్రమించాలి

- ర్యాలీలు, రోడ్‌షోలను విజయవంతం చేయాలి
- ముఖ్య నేతల సమావేశాల్లో కమల్‌రాజు, కొండబాల

వైరా టౌన్: మాట్లాడుతున్న టీఎస్ సీడ్స్ మాజీ చైర్మన్ కొండబాల, మధిర: మాట్లాడుతున్న జడ్పీ చైర్మన్ కమల్‌రాజు

మధిర/ వైరా టౌన్/ ఎర్రుపాలెం, మే 2: ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి నామా నాగేశ్వరరావు శుక్రవారం మండలంలో నిర్వహించే ఎన్నికల ప్రచార ర్యాలీని విజయవంతం చేయాలని జడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజు పిలుపునిచ్చారు. మధిరలోని పార్టీ కార్యాలయంలో గురువారం జరిగిన ముఖ్యకార్యకర్తలతో సమావేశంలో ఆయన మాట్లాడారు. నామా నాగేశ్వరరావు ర్యాలీ శనివారం సాయంత్రం 5 గంటలకు ర్యాలీ జరుగుతుందన్నారు. రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ తాతా మధు, మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు, డీసీసీబీ మాజీ చైర్మన్ కూరాకుల నాగభూషణంతోపాటు ఇతర ముఖ్యనాయకులు హాజరుకానున్నట్లు చెప్పారు. కాంగ్రెస్, బీజేపీ నాయకులు చేస్తున్న అసత్య ప్రచారాలను తిప్పి కొట్టే విధంగా కార్యకర్తలు, నాయకులు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. నామా నాగేశ్వరరావు గెలుపే ధ్యేయంగా ప్రతిఒక్కరూ అహర్నిషలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. మధిరలోని కౌన్సిలర్లు, పార్టీ అధ్యక్ష కార్యదర్శులు పెద్ద ఎత్తున జనసమీకరణ చేయాలని కోరారు. సమావేశంలో పార్టీ నాయకులు రావూరి శ్రీనివాసరావు, కనుమూరి వెంకటేశ్వరరావు, బొగ్గుల భాస్కర్‌రెడ్డి, అరిగె శ్రీనివాసరావు, కౌన్సిలర్లు ఇక్బాల్, మాధవి, అప్పారావు, కొటారి రాఘవరావు, కటికల సత్యనారాయణరెడ్డి, కోటిరెడ్డి, కొత్తపల్లి నర్సింహారావు, ఏబీ రెడ్డి, తొగరు ఓంకార్ పాల్గొన్నారు.

సైనికుల్లా పనిచేయాలి: కొండబాల

ఖమ్మం బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి నామా నాగేశ్వరరావు గెలుపు కోసం ప్రతిఒక్కరూ కష్టపడి పనిచేయాలని విత్తనాభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు బీఆర్ఎస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. వైరాలోని పార్టీ కార్యాలయంలో గురువారం జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. బూత్ లెవెల్‌లో క్షేత్రస్థాయిలో సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ నాయకులు బాణాల వెంకటేశ్వరరావు, మద్దెల రవి, బానోత్ మదన్‌లాల్, ఆర్జేసీ కృష్ణ, ముళ్లపాటి సీతారాములు, కట్టా కృష్ణార్జున్‌రావు పాల్గొన్నారు.

ఎర్రుపాలెంలో రేపు నామా రోడ్‌షో

ఎర్రుపాలెం మండలంలోని బనిగండ్లపాడు గ్రామంలో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి నామా నాగేశ్వరరావు శనివారం రోడ్‌షో నిర్వహిస్తారని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పంబి సాంబశివరావు, కార్యదర్శి యన్నం శ్రీనివాసరెడ్డి గురువారం తెలిపారు. పార్టీ ముఖ్య నేతలు హాజరుకానున్నట్లు చెప్పారు. నాయకులు, కార్యకర్తలు సక్సెస్ చేయాలని కోరారు.

మున్ముందూ మరిన్ని మంచి ఫలితాలు సాధించాలి

10 జీపీఏ సాధించిన ప్రభుత్వ విద్యార్థులకు కలెక్టర్ అభినందన

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో మాట్లాడుతున్న కలెక్టర్

మామిళ్లగూడెం/ చింతకాని/ కొణిజర్ల/ కారేపల్లి, మే 2: ఆ పదోతరగతి విద్యార్థులంతా ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివారు. 'వావ్.. సూపర్' అంటూ, అందరూ అబ్బురపడేలా.. వార్షిక పరీక్షల్లో 10కి 10 జీపీఏ సాధించారు. ఇటీవల వెలువడిన పదోతరగతి వార్షిక ఫలితాల్లో ప్రభుత్వ విద్యాసంస్థల్లోని 16 మంది విద్యార్థులు 10 జీపీఏ సాధించారు. వీరందరినీ గురువారం కలెక్టరేట్‌లో కలెక్టర్ వీపీ గౌతమ్ వద్దకు విద్యాశాఖ అధికారులు తీసుకెళ్లారు. వారందరినీ కలెక్టర్ పలకరించారు. 'ఎలా చదివారు..? ఎలాంటి ప్రణాళిక వేసుకున్నారు..? అమ్మానాన్నలు ఏం చేస్తుంటారు?' ఇలా అన్ని వివరాలు తెలుసుకున్నారు. చక్కటి ఫలితాలు సాధించారంటూ అభినందించారు. వారితో పాటు వారి తల్లిదండ్రులకూ శాలువాలు కప్పి సత్కరించారు. విద్యార్థులకు జ్ఞాపికలను బహూకరించారు. వారితో ఆయన మాట్లాడుతూ.. 'ఇలాగే బాగా చదవండి, చక్కటి ఫలితాలు సాధించండి. ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకోండి. దానిని చేరుకునేందుకు అహర్నిశలు శ్రమించండి. అనుకున్నది సాధించి, అందరూ గర్వపడేలా ఉన్నత స్థానానికి ఎదగండి' అని ఆకాంక్షించారు. 'తదుపరి చదువు, కెరీర్ విషయంలో వీరికి మార్గ నిర్దేశనం చేయండి' అని విద్యాశాఖ అధికారులకు సూచించారు. డీఈవో సోమశేఖర శర్మ, సీఎంవో రాజశేఖర్, డీసీఈబీ కార్యదర్శి నారాయణ, ఆర్‌సీవోలు ప్రత్యూష, అంజలి, విద్యాసంస్థల ప్రిన్సిపాళ్లు, ప్రధానోపాధ్యాయులు, టీచర్లు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే సండ్ర పరామర్శ

అగ్నికి ఆహుతైన ఇళ్లను పరిశీలిస్తున్న మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య

పెనుబల్లి, మే 2: పెనుబల్లి, సత్తుపల్లి మండలాల్లోని పలు బాధిత కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య గురువారం పరామర్శించారు. పెనుబల్లి మండలం మండాలపాడుకు చెందిన బీఆర్ఎస్ నాయకుడు గడ్డం శ్రీరాములు పక్షవాతంతో బాధపడుతుండడంతో ఆయనను పరామర్శించి ఆరోగ్య పరిస్థితులను తెలుసుకున్నారు. అదే గ్రామానికి చెందిన గాయం కృష్ణయ్య, గాయం జగన్నాథం, గాయం పుల్లయ్య ఇళ్లు ఇటీవల అగ్నికి ఆహుతి కావడంతో ఆయా బాధితులను కూడా పరామర్శించి ధైర్యం చెప్పారు. సత్తుపల్లి మండలం రామగోవిందాపురానికి చెందిన గుంటక సీతారెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందడంతో ఆయన నివాసానికి వెళ్లిన సండ్ర.. సీతారెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బీఆర్ఎస్ నాయకులు చెక్కిలాల మోహన్‌రావు, కనగాల వెంకట్రావు, మందడపు అశోక్, పసుమర్తి వెంకటేశ్వరరావు, తడికమళ్ల తాతారావు, కాకాటి ప్రకాశ్, మోరంపూడి మధు, మాగం రాఘవులు, దొడ్డా శంకర్‌రావు, శీలపురెడ్డి హరికృష్ణారెడ్డి, మట్టా ప్రసాద్, రామిశెట్టి శివ, తోట నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

డయల్-100ను దుర్వినియోగం చేయొద్దు: సీపీ సునీల్‌దత్

మామిళ్లగూడెం, మే 2: ఆపత్కాలంలో ప్రజలను ఆదుకునేందుకు, రక్షించేందుకు ఉద్దేశించిన డయల్-100ను ఏ ఒక్కరూ దుర్వినియోగం చేయవద్దని పోలీస్ కమిషనర్ సునీల్‌దత్ ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. పోలీసుల సేవలు అత్యవసరమైనప్పుడు మాత్రమే ఈ నంబర్‌కు కాల్ చేయాలని కోరారు. ఏప్రిల్ నెలలో డయల్-100కు 4483 కాల్స్ వచ్చినట్లు, 91 కేసులలో ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు పేర్కొన్నారు. నమోదైన కేసుల్లో హత్యాయత్నం-1, మహిళలకు వేధింపులు-6, దొంగతనాలు-6, సాధారణ ఘటనలు-30, ప్రమాదాలు-19, అనుమానాస్పద మరణాలు-4, ఇతర కేసులు-25 ఉన్నాయని వివరించారు. కొందరు తప్పుడు (ఫేక్) కాల్స్ చేస్తున్నారని, ఇలా దుర్వినియోగం చేయడం సరికాదని పేర్కొన్నారు.

ఎల్లుండి 'నీట్'

కోఆర్డినేటర్ పార్వతిరెడ్డి

ఖమ్మం ఎడ్యుకేషన్, మే 2: వైద్య విద్య చదవాలనుకుంటున్న వారి కోసం నేషనల్ టెస్టింగ్ అథారిటీ(ఎన్‌టీఏ) ఈ నెల 5న నేషనల్ ఎలిజిబిలిటీ కం ఎంట్రెన్స్ టెస్ట్ (నీట్) నిర్వహించనుంది. దీనికి ఏర్పాట్లు పూర్తయినట్లు జిల్లా కోఆర్డినేటర్ ఆర్.పార్వతిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఖమ్మంలోని హార్వెస్ట్ పబ్లిక్ స్కూల్, ఎస్‌వీఎం స్కూల్, వీవీసీ స్కూల్, మ్యాక్స్ కాలేజ్, బ్లూమింగ్ మైండ్స్ స్కూల్ కేంద్రాలుగా పరీక్ష ఉంటుందని వివరించారు. ఈ ఐదు కేంద్రాల్లో మొత్తం 3,260 మంది విద్యార్థులు హాజరవుతారని పేర్కొన్నారు. మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5:.20 గంటల వరకు పరీక్ష ఉంటుందని తెలిపారు. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 1:30 గంటల వరకు మాత్రమే కేంద్రాల్లోకి అనుమతి ఉంటుందని పేర్కొన్నారు. కేంద్రాల్లోకి ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి ఉండదని, ప్రభుత్వ గుర్తింపు ఉన్న ఒరిజనల్ కార్డును వెంట తెచ్చుకోవాలని తెలిపారు.

నేలకూలిన భారీ వృక్షం.. ట్రాఫిక్‌కు అంతరాయం..

భారీ వృక్షం కూలడంతో నిలిచిపోయిన ద్విచక్ర వాహనాలు

చింతకాని, మే 2: మండలంలోని నాగులవంచ సమీపంలో బోనకల్లు - ఖమ్మం ప్రధాన రహదారిపై గురువారం మధ్యాహ్నం ఓ భారీ వృక్షం నేలకూలింది. దీతో ఆ మార్గంలో గంటపాటు వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. కొంతమంది గుర్తుతెలియని వ్యక్తులు రహదారి పక్కన ఉన్న చెత్తకు బుధవారం రాత్రి నిప్పంటించారు. దీంతో పక్కనే ఉన్న భారీ వృక్షానికి నిప్పంటుకొని అది పూర్తిగా కాలిపోయింది. స్థానికుల సమాచారం మేరకు ఘటనా స్థలానికి ఫైర్ సిబ్బంది చేరుకుని మంటలను ఆర్పారు. గురువారం మధ్యాహ్నం పెనుగాలికి ఆ చెట్టు రోడ్డుపై అడ్డంగా పడింది. ఎస్సై నాగుల్‌మీరా ఆధ్వర్యంలో జేసీబీ సాయంతో ఆ చెట్టును తొలగించి ట్రాఫిక్‌ను పునరుద్ధరించారు.

పాస్టర్స్ ఫెలోషిప్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

ఫెలోషిప్ అధ్యక్షుడు ఆదాం

ఎర్రుపాలెం, మే 2: పాస్టర్స్ ఫెలోషిప్ అసోసియేషన్ మండల నూతన కమిటీని గురువారం ఎర్రుపాలెంలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కే ఆదాం, సెక్రటరీగా అహరో, ట్రెజరర్‌గా వీ రామారావు, వైస్‌ప్రెసిడెంట్‌గా టీ నోవాహ్రా, జాయింట్ సెక్రటరీగా డీ జయపాల్, ఎగ్జిక్యూటీవ్ మెంబర్‌గా కే ఆనందరావు, టీ ఐజాక్, కే ఏసు, ఎన్ శ్యామ్, ఏ చిరంజీవి, సలహదారులుగా బీఆర్ సుధాకర్, వీ జయరాజు, కే బాబురావు, గౌరవ అధ్యక్షులుగా జీ.మోషె, ఎం.శారద, పుష్పలత ఎన్నికయ్యారు.

8, 9 తేదీల్లో మండలాలస్థాయి కబడ్డీ పోటీలు

ఎర్రుపాలెం, మే 2: మండలంలోని గుంటుపల్లి గోపవరం ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ఈ నెల 8, 9 తేదీల్లో గంపలగూడెం, తిరువూరు, మధిర, మైలవరం, బోనకల్లు, ఎర్రుపాలెం, చింతకాని, వైరా మండలాల స్థాయిలో జూనియర్స్ కబడ్డీ పోటీలు నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పోటీల్లో పాల్గొనదల్చిన వారు రూ.600 ఎంట్రీ ఫీజు చెల్లించి తమ పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు. విజేతలకు బహుమతులు అందజేయనున్నట్లు వివరించారు. వివరాలకు 7893076553, 7013937219 నంబర్లను సంప్రదించాలని కోరారు.

టీఈఈయూ-1104 కమిటీ ఎన్నిక

మామిళ్లగూడెం, మే 2: తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ (టీఈఈయూ)-1104 ఎంఆర్‌టీ డివిజన్ కమిటీ ఎన్నికలు గురువారం ప్రాంతీయ కార్యదర్శి తక్కెళ్లపల్లి శేషగిరిరావు ఆధ్వర్యంలో జరిగాయి. అధ్యక్షుడిగా ఎ.సన్యాసిరావు, కార్యనిర్వాహక అధ్యక్షుడిగా జి.నర్సింహారావు, కార్యదర్శిగా టి.ప్రవీణ్‌రావు, ఉపాధ్యక్షుడిగా కె.చిరంజీవి, అదనపు కార్యదర్శిగా జె.ప్రసాద్, కోశాధికారిగా ఎం.నాగేశ్వరరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నాయకులు జీఎల్ఎన్ రావు, జీవీఎస్ఎస్ శ్రీనివాస్, లక్ష్మీనరసింహారావు, శ్రీను, పాషా తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ వారోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

మామిళ్లగూడెం, మే 2: తెలంగాణ రాష్ట్ర ఉత్తర విద్యుత్ పంపిణీ సంస్థ ఈ నెల 1 నుంచి 7వ తేదీ వరకు విద్యుత్ భద్రత వారోత్సవాలను నిర్వహిస్తున్నది. ఈ కార్యక్రమ పోస్టర్‌ను గురువారం ఖమ్మం సర్కిల్ ఎస్ఈ కార్యాలయంలో ఎస్ఈ సురేందర్ ఆవిష్కరించారు. డీఈఈటీ బాబురావు, ఖమ్మం డివిజన్ డీఈఈ రామారావు, సత్తుపల్లి డీఈఈ రాములు, ఏడీఈలు సుధాకర్‌రావు, సతీష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌సీసీ బీ సర్టిఫికెట్లు ప్రదానం

ఖమ్మం ఎడ్యుకేషన్, మే 2: నగరంలోని ఆర్జేసీ డిగ్రీ కళాశాల ఎన్‌సీసీ విద్యార్థులకు బీ-సర్టిఫికెట్లను చైర్మన్ ఆర్జేసీ కృష్ణ గురువారం ప్రదానం చేశారు. కళాశాలలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అలవాల లింగయ్య, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మిపతి, ఎన్‌సీసీ ఇన్‌చార్జ్ గౌతమి తదితరులు పాల్గొన్నారు.

వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు ప్రారంభం

వైరా టౌన్, మే 2: వైరాలోని మినీ ఇన్ డోర్, ఔట్ డోర్ స్టేడియంలో వేసవి శిక్షణ శిబిరాలు ప్రారంభమయ్యాయి. ఈ నెల 1న మొదలైన ఈ శిబిరాలు ఈ నెల 30 వరకూ కొనసాగనున్నాయి. క్రీడల్లో ఆసక్తి గల విద్యార్థులు స్టేడియానికి చేరుకోవడంతో అక్కడి శిక్షకులు వివిధ క్రీడల్లో వారికి తర్ఫీదునిస్తున్నారు. ముఖ్యంగా షటిల్ అండ్ లాన్ టెన్నిస్ క్రీడాంశాల్లో బాలబాలికలకు ఉచితంగా కోచింగ్ ఇస్తున్నట్లు వైరా ఇన్ డోర్ స్టేడియం ఇన్‌చార్జి పీ.తిరుపతిరావు తెలిపారు. ఆసక్తిగల విద్యార్థులు ఆధార్‌కార్డు జిరాక్స్, ఒక పాస్‌పోర్ట్ సైజ్ ఫొటో తీసుకొని స్టేడియంలోని తమ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

పంట పొలాల్లో వ్యాపించిన మంటలు

వేంసూరు, మే 2: మండలంలోని మర్లపాడు గ్రామం నుంచి కందుకూరు వెళ్లే రహదారిలోని ఎస్సీ కాలనీ సమీపంలో పంట పొలాల్లో గురువారం మంటలు వ్యాపించాయి. విషయం తెలుసుకున్న ఫైర్‌సిబ్బంది అక్కడకు చేరుకుని గ్రామ పంచాయతీ కార్యదర్శి సురేశ్‌రెడ్డి, సిబ్బంది, గ్రామస్తుల సహకారంతో మంటలను అదుపు చేశారు.

వెంకటరెడ్డికి సీపీఐ నాయకుల నివాళి

కూసుమంచి, మే 2: మండలంలోని గైగోళ్లపల్లి గ్రామానికి చెందిన సీపీఐ సీనియర్ నాయకుడు సంగబత్తు వెంకటరెడ్డి ఇటీవల మృతిచెందారు. విషయం తెలుసుకున్న సీపీఐ జాతీయ నేత నారాయణ, ఇతర నాయకులు గురువారం గైగోళ్లపల్లిలోని వెంకటరెడ్డి నివాసానికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. సీపీఐ నాయకులు బాగం హేమంతరావు, పోటు ప్రసాద్, డాక్టర్ రాంమోహన్‌రావు, మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

గుండెపోటుతో వ్యక్తి మృతి

సత్తుపల్లి, మే 2: కల్లూరు ఎన్ఎస్‌పీలో లస్కర్‌గా పనిచేస్తున్న కిన్నెర వీరాస్వామి (60) గుండెపోటుకు గురయ్యారు. వెంటనే గమనించిన కుటుంబసభ్యులు ప్రభుత్వ ఆసుపత్రికి తీ